**WANTED REPORTERS**

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

రెండు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకుని ప్రజల గొంతుకై కొనసాగుతున్న మనం తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు విలేకరులు కావలెను. స్థానిక సమస్యలపై అవగాహన కలిగి తెలుగు భాషపై పట్టున్నవారు సంప్రదించగలరు..

కావలసిన జిల్లాలు

విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, మన్యం (పార్వతీపురం)

పైన పేర్కొన్న జిల్లాలకు వాటి పరిధిలోని మండలాలకు రిక్రూట్మెంట్ జరుగుతుంది.

ఆసక్తి కలవారు సంప్రదించగలరు

విలేకరులు కావలెను (కాంటాక్ట్ ఇమీడియెట్లీ)

ఎం.వి.ఎస్.జి. తిలక్, ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరో చీఫ్

e-mail id : journalist.tilak03@gmail.com

సంప్రదించాల్సిన నెంబరు : 94945 24365



# మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

ఉమ్మడి

## ఉత్తరాంధ్ర జిల్లాలు

మంగళవారం | 31 | మార్చి | 2026 | పేజీలు : 12



2వ పేజీలో

## పేదల సొంతింటి కల సాకారం చేసిన కూటమి ప్రభుత్వం


3వ పేజీలో

## మహిళలు మరియు పిల్లల భద్రతకు అధిక ప్రాధాన్యత

: రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత


2వ పేజీలో

## నగరంలో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడే వారిపై ఉక్కుపాదం

- నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి


2వ పేజీలో

# పేదరికం లేని సమాజం లక్ష్యం

- పి4తో బంగారు కుటుంబాల విజయం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు


2వ పేజీలో

## పీజీఆర్ఎస్ వినతులకు సకాలంలో పరిష్కారం చూపాలి

- అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి


3వ పేజీలో

## కూటమి ప్రభుత్వం సొంతింటి కలను నిజము చేస్తుంది : ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ


3వ పేజీలో

## కౌమార దశలో గర్భధారణ అనర్ధాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తదితరులు గోడపత్రికలు అవిష్కరణ

# పేదల సొంతింటి కల సాకారం చేసిన కూటమి ప్రభుత్వం

- టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఘనంగా అందజేత : టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

ఒకటి తరువాయి

**విశాఖపట్నం , మార్చి 30 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమం పేదల జీవితాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా గాజువాక నియోజకవర్గం పరిధి లో తలారువానిపాలెంలో టిడ్కో గృహ సముదాయాల ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించబడింది. విశాఖపట్నం ఇంచార్జ్ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మరియు బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు లబ్ధిదారులకు గృహాలను అందజేశారు. ఈ సందర్భంగా గాజువాకలో 1393 ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా పేదల గృహ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కూటమి ప్రభుత్వం కార్యాచరణను వేగవంతం చేసిందన్నారు. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేస్తున్నామని తెలిపారు. గతేడాది తొలి విడతలో 3 లక్షల ఇళ్లను పంపిణీ చేయగా, ఇప్పుడు రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను అందిస్తున్నామని పేర్కొన్నారు. మొత్తంగా గత 21 నెలల కాలంలోనే 5.50 లక్షల ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడం ప్రభుత్వ పనితీరు, సంకల్పబలం స్పష్టంచేస్తోందన్నారు. 2019 నాటికే పూర్తయిన ఇళ్లను గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురిచేసి, కేవలం రంగులు మార్చే పేరుతో సుమారు రూ. 300 కోట్లు దుర్వినియోగం చేసిందని పల్లా ఆరోపించారు. మౌలిక వసతులు కల్పించకుండా, సిమెంట్ రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, ఎస్‌టీపీ వంటి అవసరాలను పట్టించుకోకుండా ఇళ్లను ఖాళీగా ఉ ంచడం వైసీపీ పాలన వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఇళ్ల కోసం డబ్బులు చెల్లించిన లబ్ధిదారులను మభ్యపెట్టి ఇళ్లను అందించకుండా తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిధులు సమీకరించి, పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసి గృహాలకు జీవం పోసిందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, పరిపాలనా నైపుణ్యంతో పేదల గృహ కలను సాకారం చేస్తోందన్నారు. సంక్షేమం -అభివృద్ధి సమన్వయంతో ముందుకు సాగే పాలనకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరింత వేగంతో గృహ నిర్మాణం, పంపిణీ కార్యక్రమాలను విస్తరిస్తూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

# నగరంలో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడే వారిపై ఉక్కుపాదం

ఒకటి తరువాయి

**విశాఖపట్నం , మార్చి 30 ( మనం న్యూస్ ) :** నగర వ్యాప్తంగా బెట్టింగ్ నిర్వాహకులపై, ఆన్‌లైన్ బుకీలపై ప్రత్యేక పోలీస్ బృందాలతో ఇప్పటికే నిరంతర నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని నగర సిపి తెలిపారు. బెట్టింగ్ నిర్వహించినా, ప్రోత్సహించినా లేదా పాల్గొన్నా ఏపీ జూద చట్టం ప్రకారం కఠిన కేసులు నమోదు చేయడం జరుగుతుందనీ. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చనే ఆశతో బెట్టింగ్ యాప్‌ల ఉచ్చులో పడకండి. శ్రమించకుండా వచ్చే సొమ్ము శాశ్వతం కాదు, అది మీ భవిష్యత్తును అంధకారం చేస్తుందనీ. తమ పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా ఉంచాలి.

స్మార్ట్ ఫోన్‌లలో వారు ఏ యాప్స్ వాడుతున్నారు, ఎవరితో మాట్లాడుతున్నారు అనేది గమనిస్తూ ఉండాలనీ, క్రికెట్ ఒక వినోదం మాత్రమే. దానిని జూదంగా మార్చి మీ కుటుంబాలను వీధిన పడేయకండి. ఒక్క తప్పుడు అడుగు మీ బంగారు భవిష్యత్తును, తల్లిదండ్రుల కలలను చిన్నాభిన్నం చేస్తుందనీ. బాల్-టు-బాల్ బెట్టింగ్, ఆకర్షణీయమైన ఆఫర్ల వెనుక పెద్ద మోసం దాగి ఉంటుందనీ. బెట్టింగ్ వల్ల అప్పుల పాలు కావడమే కాకుండా, సామాజికంగా గౌరవం కోల్పోవాల్సి వస్తుందనీ. మీ పరిసరాల్లో ఎక్కడైనా బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100/112 కు గానీ, నగర ?పోలీస్ కమిషనర్ వ్యక్తిగత నంబర్ 7995095799 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయన్నారు

# పేదరికం లేని సమాజం లక్ష్యం






ఒకటి తరువాయి

**పార్వతీపురం , మార్చి 30 ( మనం న్యూస్ ) :** రాష్ట్రంలో సంపన్నవర్గాల వారు పేదలకు సాయం అందించేందుకు వీలుగా ప్రభుత్వం పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్‌షిప్' (పి-4) విధానం ద్వారా పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పి4 మొదటి వార్షికోత్సవ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'పి4' కార్యక్రమం రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిం దన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా తిరుపతిలో ముఖ్యమంత్రి నిర్వహించిన ఆన్‌లైన్ కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం జిల్లా కేంద్రంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

**9.5 లక్షల మంది నమోదు - 5 లక్షల మందికి లబ్ధి**

సమాజంలో ఆర్థిక అసమానతలను తొలగించడమే ధ్యేయంగా సాగుతున్న ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 9.5 లక్షల మంది సహాయం కోసం తమ పేర్లను నమోదు చేసుకున్నారు. విద్య, వైద్యం, ఉపాధి వంటి రంగాల్లో సహాయం కోరిన వీరిని ప్రభుత్వం 'బంగారు కుటుంబాలు'గా గుర్తించింది. ప్రభుత్వ చొరవతో దాతలను (మార్గదర్శకులు) ఈ కుటుంబాలతో అనుసంధానం చేయడం ద్వారా కేవలం ఏడాది కాలంలోనే 5 లక్షల మందికి లబ్ధి చేకూరిం దన్నారు. పి3 నుంచి పి4 వరకు ఒక ప్రస్థానం గతంలో ప్రభుత్వం మరియు ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా రోడ్లు, ఎయిర్‌పోర్టులు, పోర్టులు వంటి మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందాయని, అయితే ఇప్పుడు ముఖ్యమంత్రి దీనికి ప్రజలను కూడా జోడించి 'పి4'గా మార్చారని వివరించారు. 1995లో ప్రవేశపెట్టిన జన్మభూమి కార్యక్రమం తరహాలోనే, ఇప్పుడు సమాజంలోని ధనవంతులు, పారిశ్రామికవేత్తలు పేద కుటుంబాలను దత్తత తీసుకుని వారిని ఆర్థికంగా పైకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

**వెనుకబడిన జిల్లాలపై ప్రత్యేక దృష్టి**

పార్వతీపురం వంటి గిరిజన మరియు వెనుకబడిన జిల్లాల్లో పారిశ్రామికవేత్తల కొరత ఉన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది. అందులో భాగంగా రాష్ట్రంలోని మొత్తం 175 నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ స్థానిక మార్గదర్శకులు తక్కువగా ఉన్నందున విశాఖపట్నం వంటి నగరాల నుంచి లేదా రాష్ట్ర స్థాయి నుంచి పెద్ద ఎత్తున దాతలను ఈ జిల్లాలోని 'బంగారు కుటుంబాలకు' అనుసంధానం చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో. శాసన సభ్యులు బి. విజయచంద్ర, జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి, జేసీ యశ్వంత్ కుమార్ రెడ్డి, 'బంగారు కుటుంబం' మార్గదర్శి సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# పీజీఆర్ఎస్ వినతులకు సకాలంలో పరిష్కారం చూపాలి

ఒకటి తరువాయి

**విశాఖపట్నం , మార్చి 30 ( మనం న్యూస్ ) :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ప్రజల నుంచి వచ్చే వినతులకు సకాలంలో నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులను జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి ఆదేశించారు. ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో నిర్వహించిన పీజీఆర్ఎస్ లో అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజల నుంచి అందే పిర్యాదులకు తగిన విధంగా సరైన రీతిలో ఎండార్స్మెంట్ ఇవ్వాలని, సంతృప్తికర విధంగా పరిష్కారం చూపాలన్నారు. ఈ క్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఫిర్యాదుదారులు వివిధ సమస్యలపై 294 వినతులు సమర్పించగా అందులో రెవెన్యూ విభాగానికి చెందినవి 50, జీవీఎంసీ 69 ఉన్నాయి. ఇతర అన్ని శాఖల సంబంధించి 145 వినతులు రాగా పోలీస్ శాఖకు 30 వచ్చాయి. జాయింట్ కలెక్టర్ తో పాటు డి.ఆర్.ఓ. ఎం విశ్వేశ్వర నాయుడు నాయుడు ప్రజల నుంచి వినతులు స్వీకరిం చారు. వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# మహిళలు మరియు పిల్లల భద్రతకు అధిక ప్రాధాన్యత



ఒకటి తరువాయి

**విజయనగరం , మార్చి 30 ( మనం న్యూస్ ) :** విజయనగరం జిల్లా రూరల్ పోలీసు స్టేషన్ ను రాష్ట్ర హోంశాఖ మంత్రి విజయనగరం జిల్లా ఇంచార్జ్ మంత్రి వంగలపూడి అనిత ఆకస్మికంగా తనిఖీ చేసి, స్టేషన్ పరిసరాలను మరియు స్టేషనులోని రికార్డులను పరిశీలించారు. అనంతరం స్టేషనులో సిబ్బంది వివరాలను మరియు స్టేషనులో జరుగుతున్న క్రైమ్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో శక్తీ టీంలు ప్రతి స్కూలు కాలేజీలను సందర్శించి మహిళల పిల్లల భద్రత శక్తి యాప్ పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, మహిళలు పిల్లల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీసు స్టేషన్ పరిసరాలలో వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి జిల్లా కేంద్రంలో ఒక ప్రదేశంను గుర్తించి అక్కడకు తరలించాలని, తద్వారా పోలీసు స్టేషనులో ఖాళీ స్థలం ఉంటుందని, దానిని వేరే అవసరాలకు వినియోగించుకోవచ్చునని పోలీసు అధికారులకు సూ చించారు. పోలీసు స్టేషను లో జరుగుతున్న క్రైమ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ లో ఉండే రికార్డులను పరిశీలించి పోలీసు అధికారులకు కొన్ని సూచనలు చేసారు. అనంతరం సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. అదే విధంగా జిల్లాలో నేరాలు నియంత్రించుటకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని మంత్రి తెలిపారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో జిల్లా ఎస్పీ ఎ.ఆర్ .దామోదర్ విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజు, విజయనగరం డీఎస్పీ ఆర్.గోవిందరావు, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, 1వ పట్టణ సిఐ చౌదరి, ఎస్ఐ అశోక్ కుమార్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం సొంతింటి కలను నిజము చేస్తుంది : ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

ఒకటి తరువాయి

**అనకాపల్లి , మార్చి 30 ( మనం న్యూస్ ) :** కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పేదలకు సొంత ఇంటి కలను నిజము చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన రాష్ట్ర పేదలందరికీ సొంత ఇంటి కల నిజం చేయాలనిసంకల్పంతో మన ఇల్లు మన గౌరవం నినాదంతో ప్రభుత్వం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం మరియు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ సంయుక్తంగా పేదవాడి ఇంటి కల నిజం చేస్తున్న తరుణంలో ఆదివారం అనకాపల్లి నియోజకవర్గంలో అక్కిరెడ్డిపాలెం గ్రామంలో మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ చేతుల మీదుగా లబ్ధిదారులకు తాళాలు అందజేసే కార్యక్రమం చేపట్టారు. మాజీ శాసన మండల సభ్యులు బుద్ద నాగ జగదీష్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర నాయకులతో కలిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో సొంత ఇంటి కలను సుసాధ్యం చేయడం గొప్ప విషయం అన్నారు. సందర్భంగా యజమానులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

సొంత ఇంటి కల సహకారం చేసుకోవడం ప్రతి కుటుంబానికి గొప్ప ఆనందం క్షణం అని, కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని పట్టుదలతో ప్రణాళిక బద్ధంగా నిర్మాణాన్ని పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 20 నెలల వ్యవధిలో మీ గృహాన్ని పూర్తి చేసి ఈరోజు మీ చేతి ఇంటి తాళాలను అందించడం జరుగుతుందని, ఈ ఇల్లు మీ పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాదిగా మీ కుటుంబాన్ని భద్రతగా ఉండాలని, మీ జీవితంలో ఆనందం, ఆత్మ విశ్వాసం, అభివృద్ధి తీసుకురావాలి ఆశిస్తున్నాము అన్నారు. అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా ఈ కూటమి ప్రభుత్వం వచ్చాక లక్ష 50 వేల రూపాయలతో పాటు అదనంగా సుమారు 50 వేల రూపాయల పెంచి గృహ నిర్మాణం కొరకు ఇస్తూ రాష్ట్రవ్యాప్తంగా 2,50,893 లక్షల ఇళ్లను, అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా 10414 ఇళ్లకు గాను 42.41 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో16.55 కోట్లు రూపాయలు మంజూరుతో 1868 పూర్తి చేసుకున్న ఇండ్లకు తాళాలు అందచేస్తున్నామని అన్నారు. అతి త్వరలోనే ఈ ప్రాంతానికి మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి మండలం, అక్కిరెడ్డిపాలెం గ్రామ కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# రహదారి పనులు గడువు లోగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

**పార్వతీపురం , మార్చి 30 ( మనం న్యూస్ ) :** ఏజెన్సీ ప్రాంత రహదారి పనులను ఉదాశీనత పనికిరా దని, గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం డోలి రోడ్ల నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ సోమవారం ఇంజినీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పనుల్లో జాప్యం పనికిరాదని, మెటీరియల్ సరఫరాలో లోపాలు లేకుండా కాంట్రాక్టర్లు త్వరితగతిన పనులు పూర్తిచేసేలా అధికారులు చొరవ చూపాలని అన్నారు. డెత్ వర్క్ ఫార్మేషన్, రోలింగ్, కాంపాక్షన్ పనులు పూర్తయినప్పటికీ, లేయర్ పనులు ఇంకా పూర్తి కాకపోవడం పట్ గ్రౌండ్ లెవల్ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ పనులన్నీ వచ్చే నెల 10వ తేదీలోపు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ముందస్తు ప్రణాళికతో మెటీరియల్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. అధికారులు కార్యాలయాలకు పరిమితం కాకుండా




నిరంతరం ఫీల్డ్‌లో ఉండి పనులను పర్య వేక్షించాలన్నారు. ప్రతిరోజూ పనుల పురోగతికి సంబంధించిన ఫోటోలు, వీడియోలను సమర్పించాలని ఆదేశించారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లను పునరుద్ధరించి, యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో పాలకొండ సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కౌమార దశలో గర్భధారణ అనర్థాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

ఒకటి తరువాయి

**అనకాపల్లి , మార్చి 30 ( మనం న్యూస్ ) :** కౌమార దశలో( చిన్న వయసులో) గర్భం దాల్చడం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మహిళా భివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన "కౌమార దశలో గర్భధారణ – కారణాలు, దుష్ప్రభావాలు అవగాహన" గోడ పత్రికలను జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, డి ఆర్వో వై.సత్యన్నారాయణరావు లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఇంకా అక్కడక్కడ బాల్య వివాహాలు జరుగుతుండటం విచారకరమని, దీనివల్ల బాలికలు శారీరక, మానసిక సమస్యలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కౌమార దశలో గర్భధారణ (టీనేజ్ ప్రెగ్నెన్సీ ) వల్ల కలిగే అనర్థాలపై మండల, గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను ముఖ్యంగా యువత ను చైతన్యం చెయ్యాలని అధికారులను ఆదేశించారు. లైంగిక అవగాహన లోపం, బాల్య వివాహాలు, పేదరికం మరియు సరైన తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఈ సమస్యలు తలెత్తుతున్నా యన్నారు. చిన్న వయసులో గర్భం దాల్చడం వల్ల తల్లి, శిశువు ఇద్దరికీ ప్రాణాపాయం కలగడమే కాకుండా, పోషకాహార లోపం, మానసిక ఒత్తిడి మరియు విద్యకు దూరం కావడం వంటి తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. బాల్య వివాహాలను అరికట్టడం, బాలికల విద్యను ప్రోత్సహించడం మరియు అనుమానాస్పద సంఘటనలపై తక్షణమే అధికారులకు ఫిర్యాదు చేయడం ద్వారా ఆరోగ్యవంత మైన సమాజాన్ని నిర్మించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా భివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి సూర్య లక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ హైమావతి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో ఆదర్శం వడ్డీ రాజకుమార్ : కలెక్టర్ చేతుల మీదుగా ఘన సన్మానం



**మాడుగుల/జమ్మదేవిపేట , మార్చి 30 ( మనం న్యూస్ ) :** సమాజ సేవకు మించినది లేదని నిరూపిస్తూ, అనకాపల్లి జిల్లా జమ్మదేవిపేట గ్రామ వాస్తవ్యులు వడ్డీ రాజకుమార్ (సీఈవో, శ్రీ గోశమాంబ వ్యవసాయ ఉత్పత్తుల సంఘం) తన సేవా కార్యక్రమాలతో అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ఇటీవల అనకాపల్లి కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆయన ఘనంగా సన్మానింపబడ్డారు.?గ్రామ అభివృద్ధికి రాజకుమార్ చేసిన కృషి వర్ణనాతీతం. జమ్మాదేవిపేట 20 మంది యువతీ యువకులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ అందించి, వారి భవిష్యత్తుకు బాటలు వేశారు. అలాగే, జమ్మదేవిపేట గ్రామ పంచాయతీ పరిధిలోని లోవ గౌరవరంలో స్మశాన వాటికను తన సొంత ఖర్చుతో శుభ్రం చేయించి, ఆ ప్రాంతాన్ని ఆహ్లాదకరంగా మార్చారు. అంతేకాకుండా, లోవ గవరవరంలో సిసి రోడ్ నిర్మాణానికి కూడా తన సొంత నిధులు వెచ్చించి గ్రామ ప్రజల కష్టాలను తీర్చారు. ఈ విశేష సేవా కార్యక్రమాలను గుర్తించిన ప్రభుత్వం, "బంగారు కుటుంబం" కార్యక్రమంలో భాగంగా ఆయనను ఎంపిక చేసింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆయనను ప్రత్యేకంగా సత్కరించి, అవార్డు అందజేశారు. రాజకుమార్ సేవా నిరతిని గ్రామ ప్రజలు, పలువురు ప్రముఖులు కొనియాడారు.

# గిరిజన యువతి ఆత్మహత్య



**దేవరాపల్లి , మార్చి 30 ( మనం న్యూస్ ) :** మండల కేంద్రంలో సోమ వారం విషాదకర ఘటన చోటు చేసుకుంది. అనంతగిరి మండలం కొరపర్తి గ్రామానికి చెందిన దూసరి లక్ష్మి(22) అనే యువతి అద్దె ఇంటిలో సోమవారం రాత్రి ఫ్యాన్‌కు ఉరేసుకొని మృతి చెందింది. ఆమె స్థానికంగా మెడికల్ ల్యాబ్‌లో పనిచేస్తూ చెల్లి భవానితో కలిసి నివసిస్తోంది. ప్రేమ వ్యవహారమే ఈ ఘటనకు కారణమై ఉండొచ్చని మృతురాలి చెల్లి ఆరోపిస్తోంది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కె.కోటపాడు సి హెచ్ సికి తరలిస్తామని ఎస్ఐ వి. సత్యనారాయణ వెల్లడించారు. గిరిజన కుటుంబానికి చెందిన ఈ యువతి గత ఐదు సంవత్సరాలుగా ఉపాధి కోసం దేవరాపల్లిలో నివాసం ఉంటుంది. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. గిరిజన యువతి ఆత్మహత్య దేవరాపల్లిలో సంచలనంగా మారింది.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఎమ్మెల్యే బండారు



**మాడుగుల, మార్చి 30 ( మనం న్యూస్ ) :** మాడుగుల మండల కేంద్రంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర విజన్ 2047 మొదటి వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా మాడుగుల నియోజకవర్గ శాసన సభ్యులు బండారు సత్య నారాయణమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. నియోజ కవర్గం లోని అన్ని ప్రభుత్వ శాఖల అధి కారులతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి శాఖా అధికారిని ఉద్దేశించి మాట్లా డుతూ, "మీ మీ విభాగాల్లో ప్రజలకు అందుతున్న సేవల్లో ఏవైనా లోపాలు ఉన్నాయా? ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ఏమిటి?" అని నేరుగా ప్రశ్నించారు. అధికారులు తెలిపిన వివరాలను నమోదు చేసుకున్న ఎమ్మెల్యే , కార్యాలయాల్లో ఉన్న లోపాలను వెంటనే సరిదిద్ది, ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ సామాన్య ప్రజల కష్టాల్లో తోడుగా ఉంటుందని, అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు.?ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) అధ్యక్షులు, రిజర్వాయర్ కమిటీల అధ్యక్షులు, కూటమి నాయకులు ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ భృతితో చదువుకుని ఐ.ఆర్.ఎస్.కు ఎంపిక

## - 20 ఏళ్ల నాటి ఘటన గుర్తు చేసుకున్న గంటా



**భీమునిపట్నం, మార్చి 30 ( మనం న్యూస్ ) :** సాయం కోసం ఎదురుచూస్తున్న లక్షల మంది జీవితాల్లో పి-4 వెలుగులు నింపుతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు చెప్పారు. మధురవాడ వి కన్వెన్షన్ లో సోమవారం జరిగిన పి-4 వార్షికోత్సవంలో ఆయన మాట్లాడారు. దేశం అందరికీ ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని, ఒక స్థాయికి చేరుకున్న తర్వాత సమాజానికి తిరిగి ఇవ్వడాన్ని మించిన సంతృప్తి ఉండదని పేర్కొన్నారు. చోడవరం ఎమ్మెల్యేగా 2004 నుంచి 2009 వరకు ప్రతి నెల 600 మంది నిరుద్యోగులకు స్వచ్ఛందంగా రూ. వెయ్యి చొప్పున భృతి ఇచ్చానని తెలిపారు. ఈ భృతితో చదువుకున్న ఒక యువకుడు ఐ.ఆర్.ఎస్.కు ఎంపికై.. తర్వాత కాలంలో అనేకమంది యువతకు అండగా నిలవడం ఆనందం కలిగించిందన్నారు. ప్రజలకు మంచి చేయాలన్న తపన, సంకల్పమే ఎవరినైనా ముందుకు నడిపిస్తాయని పేర్కొన్నారు. పాత రోజుల్లో గ్రామాల్లో కుటుంబంలో పెద్ద ఎవరైనా దూరమైతే ఊరు ఊరంతా అండగా నిలబడేదని.. ఆధునిక యుగంలో మానవ సంబంధాలు క్షీణించాయని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో పి 4 కాన్సెప్ట్ ను ప్రభుత్వమే చేపట్టి ప్రజలను భాగస్వామ్యం చేయడం ముదావహమన్నారు. పి 4 లో కేవలం ఆర్థిక సాయమే చేయాలనే భావన సరి కాదని, మౌలిక సౌకర్యాల కల్పన.. నైపుణ్యాభివృద్ధి.. మానవ వనరుల వినియోగం వంటివి దీని కిందకే వస్తాయని వెల్లడించారు.

# అర్హులైన జర్నలిస్ట్ లకు అక్రిడేషన్ కార్డులు : కలెక్టర్ విజయ క్రిష్ణన్ అందజేత



**అనకాపల్లి , మార్చి 30 ( మనం న్యూస్ ) :** జిల్లాలో జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్న 351 మందికి మొదట విడతలో అక్రిడేషన్లు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ క్రిష్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం సాయం త్రం డి ఎం ఎ సి కమిటీ సభ్యులకు అక్రిడేష న్ కార్డులను జిల్లా కలెక్టర్ అందజేశారు. డిఎంఎసి కమిటీ సభ్యులు కె చంద్రరావు, ఎం వెంకట్రావు పట్నాయక్, ఏ వెంకట అప్పారావు, ఎస్ ప్రసాద్ బాబు, పి నాగ శ్రీనివాసరావు, గోపీనాథ్ రావు లు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అక్రిడేషన్ స్వీకరిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. అక్రిడేషన్ పొందిన జర్నలిస్టులకు త్వరలో హెల్త్ చెకప్ చేయించడానికి కృషి చేస్తున్నామన్నారు. అర్హులైన జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ ని కూడా డిఐపిఆర్ ఓ ద్వారా చెల్లించడం జరుగుతుందన్నారు.

# పివిటిజీలకే అధిక ప్రాధాన్యం పీఎం జన్ మన్ రెండో విడత గృహాల ప్రారంభోత్సవం : డా. సియ్యారి దొన్ను దొర



**పెదబయలు , మార్చి 30 ( మనం న్యూస్ ) :** కూటమి పని చేసే ప్రభుత్వమని కబుర్లతో కాలం వెళ్ళబుచ్చే ప్రభుత్వం కాదని చెప్పేందుకు పిఎం జెన్ మన్ పథకం కింద రెండో విడతలో 19 వేలకు పైబడి గృహాల ప్రవేశవే సాక్ష్యమని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ డాక్టర్ సియ్యారి దొన్ను దొర అన్నారు.తానెప్పుడూ పివిటిజీలకే అధిక ప్రాధాన్యమిస్తానని ఏ కార్యక్రమం చేపట్టినా తొలి ప్రాధాన్యం వారికేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండో విడతగా పీఎం జన్ మన్ గృహాల ప్రారంభోత్సవం సోమవారం చేపట్టిందనీ. ఈ కార్యక్రమంలో భాగంగా పెదబయలు మండలం కిముడు పల్లి పంచాయతీ చేదుపుట్టు, పులిగొంది గ్రామాలలో పిఎం జన్ మన్ గృహ ప్రవేశాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ శోభ రాణి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 19, 963 ఇళ్లను పీఎం జన్మన్ పథకం కింద రెండో విడతలో భాగంగా కూటమి ప్రభుత్వం గృహప్రవేశాలు చేసిందన్నారు. ఈ పథకంలో భాగంగా పేదల ఇల్ల నిర్మాణం కోసం కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెట్లు ఇళ్ల స్థలం ఉచితంగా ఇస్తుందని చెప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ పివిటిజీలకు 50,000 నుంచి లక్ష వరకు అదనపు ఆర్థిక సహకారం చేస్తుందన్నారు. పేదవారి సొంతింటి కళ నెరవేరబోతున్న రోజు అని చెప్పారు. రాబోయే రోజుల్లో ఇప్పటికీ సొంతింటి కల నెరవేరని వారి కలలను కూడా కూటమి ప్రభుత్వం నెరవేర్చబోతుందన్నారు. పేదలకు అండగా తోడుగా ఉండే ప్రభుత్వం కూటమి ప్రభుత్వంఅన్నారు. ఒకపక్క అభివృద్ధి మరోపక్క సంక్షేమాన్ని సమాంతరంగా చేస్తున్న ప్రభుత్వం అన్నారు. ఈ ఆదరణ చూసి నేను పిపిటిజీగా ఎందుకు పుట్టలేదా? అని అనిపించింది చేదుపుట్టు గ్రామం పేరు చెప్పగానే పేర్ల ఉన్న చేదు కాకుండా చాలా తీయగా తనకు కనిపించిందన్నారు. “చాలా గ్రామాల్లో పర్యటించాను. అక్కడ సమస్యలు తెలుసుకున్నాను కానీ ఎంత ఆప్యాయత అనురాగం చూపించిన గ్రామాలు తనకు చాలా తక్కువగా కనిపించాయి. అందులో మీ గ్రామం మొదటిదన్నారు. చేదుపుట్టు గ్రామస్తులు చూపిన ప్రేమ అభిమానాన్ని తాను మరిచిపోబోనని చెప్పారు. తనపై పిపిటిజీలకు ఎంతైతే ప్రేమ అనురాగం ఉందో అంతకుమించి తాను తొలత అభిమానించేది పివిటిజిలనేనని తెలిపారు.కచ్చితంగా బస్సు సౌకర్యం కల్పిస్తాం స్థానిక సర్పంచి శోభారాణి తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారని కచ్చితంగా ఈ గ్రామానికి ఆమె కోరినట్టుగానే ఏపీఎస్ఆర్టీసీ బస్సు తిరుగుతుందని దొన్ను దొర చెప్పారు. కానీ దానికంటే ముందు గ్రామానికి రోడ్డు అవసరమని రోడ్డు లేకుండా బస్సు తిరగడం కష్టం కాబట్టి ముందు రోడ్డుకు నిధులు మంజూరు చేయించే బాధ్యతను తీసుకొని రోడ్డు నిర్మాణం జరిగిన తర్వాత బస్ సర్వీస్ ను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వెచ్చంగి కొండయ్య , మండల ప్రధాన కార్యదర్శి కొర్ర రాజారావు , తెలుగు యువత నియోజకవర్గ కార్యదర్శి బొండా వినోద్ , ఎంపీటీసీ కాసులమ్మ వైస్ సర్పంచ్ మత్స్యరాజు , గ్రామ కమిటీ కార్యదర్శి కొర్ర భీమేశ్వరరావు , పాంగి హరి బాబు మండల మహిళా అధ్యక్షులు కిముడు మహేశ్వరి , ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కొర్ర బాబు రావు , కొర్ర మిత్తాయి , పాంగి జగబంధు , పాంగి సింహాచలం పూజారి భోజన్న , కొర్ర తమన్న , పాంగి రామారావు , కొర్ర విశ్వనాథం , కొర్ర నాగరాజు , కిముడు శివలింగం నాయుడు , వంతాల నాగరాజు , పార్లమెం అధ్యక్షుడు పట్టిబోయిన శంకర్ నాయుడు , అరకు నియోజకవర్గం అధికార ప్రతినిధి తడబారికి చిన్న గేన్ను , అరకు వ్యాలీ క్లస్టర్ ఇంచార్జి కొర్ర శేఖర్ , మాజీ సూపర్ ఎంపిటిసి వంతల వెంకటరావు , సిరిగం పంచాయతీ అధ్యక్షుడు పూజారి మాణిక్యం , టిడిపి సర్పంచులు, ఎంపీటీసీలు, క్లస్టర్ ఇంచార్జిలు, భూత్ ఇంచార్జ్, కార్యకర్తలు పాల్గొన్నారు .

# పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేసిన ఐజి







**పార్వతీపురం మన్యం జిల్లా , మార్చి 30 ( మనం న్యూస్ ) :** పార్వతీపురం సబ్ డివిజన్ కార్యాలయాన్ని, సాలూరు రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని,సాలూరు, మక్కువ పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేసిన విశాఖపట్నం రేంజి ఐజి గోపీనాథ్ జట్టి, ఐపిఎస్ వార్షిక తనిఖీల్లో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా , పార్వతీపురం సబ్ డివిజన్ కార్యాలయనికి మార్చి 30న విచ్చేసిన విశాఖపట్నం రేంజ్ ఐజి గోపీనాథ్ జట్టి, ఐపిఎస్ కి, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్ గారు, ఏఎస్పీ మనీషా రెడ్డి,ఐపిఎస్ గారు పూల మొక్కను అందజేసి సాదర స్వగతం పలికారు. విశాఖపట్నం రేంజ్ గోపీనాథ్ జట్టి, ఐపీఎస్ గారు, జిల్లా ఎస్పీ శ్రీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపీఎస్ గారితో కలిసి పార్వతీపురం సబ్ డివిజన్ కార్యలయం, సాలూరు రూరల్ సర్కిల్ కార్యాలయం, సాలూరు, మక్కువ పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేశారు. ముందుగా ఐ జి గారు సిబ్బంది వద్ద నుండి గౌరవ వందనం స్వీకరించి, కార్యాలయ పరిసర ప్రాంతాలను, నిర్వహిస్తున్న విధానాన్ని, సంభందిత రికార్డు లను, గ్రేవ్ కేస్ ల దర్యాప్తు, వివరాలు అడిగి తెలుసుకొని , పరిశీలించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరితగతిన దర్యాప్తు చెయ్యాలని సూచించారు.నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మనీషా రెడ్డి,ఐపిఎస్, సాలూరు రూరల్ సర్కిల్ సిఐ రామకృష్ణ, సిఐ అప్పలనాయుడు సర్కిల్ పరిధి ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.






# జనన ,మరణ ధ్రువపత్రాలు జీవీఎంసీ జోనల్ కార్యాలయాల్లో సివిల్ రిజిష్ట్రేషన్ సిస్టం ద్వారా జారీ

## - ప్రిన్సిపల్ రిజిస్ట్రార్ డాక్టర్ ఈ.ఎన్.వి.నరేష్ కుమార్



**విశాఖపట్నం, మార్చి 30 ( మనం న్యూస్ ) :** జీవీఎంసీ పరిధిలో ఇకపై జనన-మరణ ధ్రువ పత్రాలు సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (సి ఆర్ ఎస్) పోర్టల్ ద్వారా జీవీఎంసీ అన్ని జోనల్ కార్యాలయాల్లో జారీ చేయబడతాయని, సచివాలయాలు, మీసేవ కేంద్రాలలో జనన,మరణ ధ్రువ పత్రాల జారీ ప్రక్రియ జరుపబడదని, ప్రజలు ఈ ప్రక్రియ ను గమనించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన వివరిస్తూ కమిషనర్, హెల్త్ మరియు ఫ్యామిలీ వెల్ఫేర్, మంగళగిరి వారి మార్గదర్శకాలను అనుసరించి రాష్ట్రంలో జనన, మరణాల నమోదుల కోసం ఒకే ఏకీకృత డేటా బేస్ ను నిర్వహించుటకు గాను యు బి డి పోర్టల్ ను నిలిపివేసినందున ..,ఇకపై జీవీఎంసీ పరిధిలో జనన, మరణ ధ్రువీకరణ పత్రాల నమోదు, జారీకి సంబంధించిన అన్ని కార్యకలాపాలను కేవలం సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టం ద్వారా మాత్రమే ఇకపై కొనసాగిస్తూ జీవీఎంసీ అన్ని జోనల్ కార్యాలయాల్లో ధ్రువీకరణ పత్రాలు జారీ ప్రక్రియ జరుగుతుందని ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని ప్రధాన వైద్యాధికారి తెలిపారు. తేదీ 26. 03. 2026 నుండి యు బి డి సర్వీసులు నిలిపివేసినందున ప్రజలు 2016 వ సంవత్సరమునకు ముందు జరిగిన జనన, మరణము లకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రముల కొరకు సచివాలయములు, మీ సేవలలో కాకుండా సంబంధిత జీవీఎంసీ జోనల్ కార్యాలయములందు దరఖాస్తు చేయవలెనని తెలిపారు. అలాగే జనన ,మరణ ధ్రువీకరణ పత్రముల కొరకు వచ్చిన ప్రజలను సంబంధిత జోనల్ కార్యాలయాలలో జనన, మరణ విభాగాలలో సందర్శించి సంప్రదించవలసిందిగా తెలియజేయాలని, కావున ప్రజలు ఈ సౌకర్యమును వినియోగించుకోవలసినదిగా సచివాలయం, మీసేవ సిబ్బందికి ప్రధాన వైద్యాధికారి ఆదేశించారు.

## తండ్రిని చంపిన తనయుడికి జీవిత ఖైదు, జరిమాన : ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

**విజయనగరం, మార్చి 30 ( మనం న్యూస్ ) :** విజయనగరం జిల్లా, 2వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో 2025 సం.లో నమోదైన హత్య కేసులో నిందితుడు విజయనగరం పట్టణం, గాజులరేగకు చెందిన కర్నపు సాయి (20 )కు జీవిత ఖైదు, రూ.2,000/–లు జరిమాన విధిస్తూ విజయనగరం డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ ఎం. బబిత తీర్పు వెల్లడించినట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. విజయనగరం పట్టణం, గాజులరేగకు చెందిన కర్నపు సాయి (20) తన తండ్రితో కలిసి నివాసం ఉంటున్నాడన్నారు. తన తండ్రి పేరు మీద ఉన్న ఇల్లును తనకు ఇచ్చేయమని, కొడుకు కొంతకాలంగా తండ్రిని అడగగా, తండ్రి అందుకు నిరాకరించగా తేది 13.02.2025న రాత్రి ఇంటికి తాగి వచ్చి తండ్రిని చేతులతో గుండె మీద బలంగా గుద్ది, కాళ్ళతో తన్ని చంపేసాడన్నారు. మృతుడి భార్య తన కూతురుతో వేరేగా నివాసం ఉంటున్నారన్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ బి.మురళి అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేయగా, విజయనగరం 2వ పట్టణ పోలీసు స్టేషన్ సిఐ టి.శ్రీనివాసరావు దర్యాప్తు చేపట్టి, హత్య కేసుగా ఆల్టర్ చేసి, నిందితుడును అరెస్టు చేసి, రిమాండుకి తరలించి, న్యాయస్థానంలో అభియోగ పత్రం దాఖలు చేశారన్నారు. ఈ కేసులో ప్రాసిక్యూషను త్వరితగతిన పూర్తి చేసేటట్లు పోలీసు మరియు జ్యుడిషియల్ అధికారులు చర్యలు చేపట్టారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. ఈ కేసు విచారణలో నిందితుడు కర్నపు సాయి (20 ) పై నేరారోపణలు రుజువు కావడంతో విజయనగరం డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ ఎం. బబిత నిందితుడికి జీవిత ఖైదు మరియు రూ.2,000/ – జరిమాన విధిస్తూ తీర్పు వెల్లడించారని ఈ కేసులో నిందితుడు శిక్షింపబడే విధంగా సాక్షులకు బ్రీఫ్ చేసి, సాక్ష్యం చెప్పే విధంగా 2వ పట్టణ పోలీసు స్టేషన్ కోర్టు ఉమెన్ కానిస్టేబుల్ టి.లక్ష్మి, సి.ఎం.ఎస్. ఎస్ఐ పి.ఈశ్వరరావు సమర్ధవంతంగా పని చేసారన్నారు. పోలీసు వారి తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు జి.సత్యం వాదనలు వినిపించగా, విజయనగరం 2వ పట్టణ పోలీసు స్టేషన్ సిఐ టి.శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేసి, ప్రాసిక్యూషను జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించారన్నారు. నిందితుడికి 13 నెలల కాలంలోనే శిక్షింపబడే విధంగా చర్యలు చేపట్టిన పిపి, పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## ప్రభుత్వం చిరు వ్యాపారులను ఆదుకోవాలి

**అనకాపల్లి , మార్చి 30 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి పట్టణ పరిధిలో ఉన్న చిరు వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలని చిరు వ్యాపారుల సంఘం ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో చిరు వ్యాపారుల సంఘ సభ్యులు స్థానిక తహసీల్దార్ జి ఆనందరావుకు వినతిపత్రం అందజేశారు. అనకాపల్లి పట్టణంలో ఎక్కువ గ్యాస్ (వాణిజ్య) వినియోగించుకుని చిన్నచిన్న హోటల్స్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్లు సకాలంలో అందించి ఆదుకోవాలని అన్నారు అలాగే ప్రభుత్వ బ్యాంకులు నుంచి తీసుకున్న రుణాల చెల్లింపు సులభ వాయిదాలను వాయిదా వేయాలని, అలాగే అధికారులు నిబంధనలు పేరుతో బనాయిస్తున్న అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, ఇబ్బందుల్లో ఉన్న మాకు ఆదుకోవాలని వారు ఆ వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కనిశెట్టి సురేష్ బాబు తో పాటు ఎన్ రాజు, కే రామకృష్ణ, కే రాజేశ్వరి, కే ధర్మేంద్ర, కాంగ్రేగుల సూర్యనారాయణ, ఎం అప్పా రావు, పి గణేష్, ఎస్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ మార్గదర్శిగా కురుజు ప్రసాద్‌కు పి4 జీరో పావర్టీ అవార్డు



**గూడెంకొత్తవీధి, మార్చి 30 ( మనం న్యూస్ ) :** పాడేరు నియోజకవర్గంలో పి4 జీరో పావర్టీ కార్యక్రమం విజయవంతంగా సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పీఎస్పీకే ట్రస్ట్ అడ్మిన్ శ్రీ కురుజు ప్రసాద్‌కు "ఉత్తమ మార్గదర్శి" పురస్కారం ప్రదానం చేశారు.


ఈ అవార్డును జిల్లా ఇంచార్జ్ మంత్రి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. పేదరిక నిర్మూలన లక్ష్యంగా రూపొందించబడిన పి4 (పబ్లిక్––ప్రైవేట్––పీపుల్ పార్టనర్షిప్) మోడల్‌లో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ పథకం ద్వారా ఆర్థికంగా బలమైన వ్యక్తులు వెనుకబడిన కుటుంబాలకు మార్గదర్శకులు గా మారి వారి అభివృద్ధికి తోడ్పడుతున్నారు. ఈ నేపథ్యంలో కురుజు ప్రసాద్ పీఎస్పీకే ట్రస్ట్ ద్వారా పాడేరు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పేద కుటుంబాలను దత్తత తీసుకుని, వారికి ఆర్థిక సహాయం, ఉపాధి అవకాశాలు, విద్య, ఆరోగ్య సేవలను అందిస్తూ సమాజంలో ఆదర్శంగా నిలిచారు. ఆయన సేవలు పి4 కార్యక్రమానికి విశేష ప్రోత్సా హాన్ని అందించాయని అధి కారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ కురుజు ప్రసాద్ చేసిన సేవలను ప్రశంసిస్తూ, యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ అవార్డు తనకు లభించడం గర్వకారణమని, ఇది మరింత సేవ చేసేందుకు ప్రేరణ నిస్తుందని కురుజు ప్రసాద్ తెలిపారు.

## జీకేవీధి ఎంపీడీఓ కార్యాలయంలో "మీ కోసం" కార్యక్రమం

**గూడెంకొత్తవీధి, మార్చి 30 ( మనం న్యూస్ ) :** ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా నిలుస్తున్న "మీ కోసం" కార్యక్రమం సోమవారం జీకేవీధి మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులందరూ హాజరై ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తాగునీరు, రహదారులు, పింఛన్లు, హౌసింగ్, రెవెన్యూ సంబంధిత సమస్యలు తదితర అంశాలపై అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. అధికారులు ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలించి, అర్హమైన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండటం తమ బాధ్యత అని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడం సులభమవుతుందని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నిరభ్యంతరంగా తెలియజేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులు పాల్గొని, ప్రజలకు అవసరమైన మార్గదర్శకాలు సూచనలపై చర్చించారు.

## రేసు డ్రైవ్ చేసిన ఐదు వాహనాలు సీజ్



**విశాఖపట్నం, మార్చి 30 ( మనం న్యూస్ ) :** శనివారం అర్ధరాత్రి కొంతమంది యువకులు మద్దిలపాలెం జంక్షన్ నుండి ఆసీలుమెట్ట జంక్షన్ మధ్యలో రేస్ డ్రైవింగ్ చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు మూడవ పట్టణ ట్రాఫిక్ సిఐ ఎస్ అమ్మి నాయుడు మరియు వారి సిబ్బంది ఆ స్థలానికి చేరుకొనగా కొంతమంది యువకులు వారి యొక్క ద్విచక్ర వాహనాలకు మార్చిన సైలెన్సర్ ఉపయోగిస్తూ పెద్దపెద్ద శబ్దాలు చేస్తూ, అరుసుకుంటూ రేస్ డ్రైవింగ్ చేస్తుండగా అందులో ఐదు వాహనాలను పట్టుకోవడం జరిగింది. ఈ ఐదు వాహనాలపై కేసులు నమోదు చేస్తూ ఆ వాహనాలను సీజ్ చేయటం జరిగింది. ఆ వాహనదారులను రేపు కోర్టులో ప్రవేశపెట్టడం జరుగుతుంది. అలాగే ఈ రేస్ డ్రైవింగ్ లో పాల్గొన్న మిగతా వారిని కూడా సీసీ కెమెరాల ద్వారా పరిశీలించి వారిని పట్టుకుని వారిపై కూడా కేసులు నమోదు జరుగుతుంది. ఇకపై ఎవరైనా రేస్ డ్రైవింగ్ చేసిన, స్టంట్స్ వేస్తూ డ్రైవింగ్ చేసిన వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తారని తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 125 ఫిర్యాదులు




**విశాఖపట్నం , మార్చి 30 ( మనం న్యూస్ ) :** ప్రతీ సోమవారం నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఈ రోజు 125 ఫిర్యాదులు రావడం జరిగినది . ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత భాగ్చి, ఐ.పి.ఎస్.ప్రత్యక్షముగా తన కార్యాలయం నందు ఉండి, నగర సబ్–డివిజన్ ఏ.సి.పి లు మరియు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్హెచ్ఓలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని, ఫిర్యాదులు స్వీకరించారు. ఈ రోజు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 125 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా పోలీసు కమిషనర్‌కి అందజేసినారు. సిపి గారు ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయ ముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబం ధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇవ్వడమైనది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదు దారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివా దాలు,భార్యభర్తల గొడవలు,మోసానికి సంబంధించినవి మరి యు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# ప్రజా ఫిర్యాదుల వేదికలో 64 ఫిర్యాదుల స్వీకరణ

## - సత్వర పరిష్కారానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు



**అనకాపల్లి, మార్చి 30 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మొత్తం 64 ఫిర్యాదులను స్వీకరించారు. భూ తగాదాలు - 31, కుటుంబ కలహాలు -- 2, మోసపూరిత వ్యవహారాలు - 5,ఇతర విభాగాలకు చెందినవి - 26ఈ సందర్భంగా ఎస్పీ తుహిన్ సిన్హా గారు సంబంధిత అధికారులను ఆదేశిస్తూ "ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలి. 7 రోజుల్లోపు విచారణ పూర్తిచేసి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. చేపట్టిన చర్యల నివేదికలను జిల్లా పోలీసు కార్యాలయానికి తప్పనిసరిగా సమర్పించాలి," అని స్పష్టం చేశారు.ఫిర్యాదు దారులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎస్పీ "ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత. ప్రజా సమస్యలను చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గృహ ప్రవేశ కార్యక్రమం..పేదింటి కల సహకారమే ప్రభుత్వ లక్ష్యం



**గూడెంకొత్తవీధి , మార్చి 30 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా జికెవీధి మండలం వంచుల పంచాయతీ పరిధిలోని ఈ కోడిసింగి గ్రామం లో లబ్ధిదారుడు గెమ్మెలి సత్తి బాబు నూతన గృహ ప్రవేశం ఘనంగా నిర్వహించారు. గ్రామ ంలో పండుగ వాతావరణం నెల కొనగా, స్థానిక ప్రజలు, నాయ కులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, పేదలందరికీ సొంత ఇల్లు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గృహ నిర్మాణ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నివాస స్థితిగతులు మెరుగువడుతున్నాయని తెలిపారు. ఇలాంటి పథకాలు గ్రామాల అభివృద్ధికి దోహదపడతాయని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమానికి ఎంపీపీ బోయిన కుమారి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కొండలరావు, సర్పంచ్ వనపల కాసులమ్మ, ఎంపిటీసీ సభ్యులు, కూటమి నాయకులు, ఎంపీడీవో రమణబాబు, హౌసింగ్ ఏఈ పసుపులేటి విమల కుమారి, సెగ్గే సూరిబాబు, పసుపులేటి పడాల్, వైసీపీ నాయ కులు గ్రామస్తులు పాల్గొన్నారు.గృహ ప్రవేశం సందర్భంగా సంప్రదాయ పూజలు నిర్వహించి, కొత్త ఇంటిలో కుటుంబ సభ్యులు సంతోషంగా ప్రవేశించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు గెమ్మెలి సత్తిబాబు ప్రభుత్వానికి,సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలో మరిన్ని గృహాల నిర్మాణ పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయని, త్వరలోనే మరిన్ని కుటుంబాలు సొంత ఇళ్లలోకి ప్రవేశించే అవకాశం ఉ ందని అధికారులు వెల్లడించారు.

# మన్యం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పిజిఆర్ఎస్ : అదనపు ఎస్పీ ఎం.వెంకటేశ్వర రావు



**మన్యం , మార్చి 30 ( మనం న్యూస్ ) :**పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఆదేశాల మేరకు, పార్వతీపురం అదనపు ఎస్పీ ఎం.వెంకటేశ్వర రావు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్తి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని ,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 09 ఫిర్యాదులు అందాయి.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ తో పాటుగా డిసిఆర్బీ సిఐ ఆదం సిబ్బంది పాల్గొన్నారు.

# సొమ్ము ఒకడిది సోకు ఒకడిది!?

## -అధికారులు లేకుండానే ప్రారంభోత్సవాలు!? - విధులు నిర్వహించేది అధికారుల ప్రజాప్రతినిధులా!



**పెదబయలు , మార్చి 30 ( మనం న్యూస్ ) :** సమాజంలో ప్రజలకు సేవలు అందించాల్సిన ప్రభుత్వ అధికారులు విధుల నిర్వహణకు నిర్వహించే భవనాలకు అధికారులు హాజరైన అనంతరం ప్రజాప్రతిని వచ్చి ప్రారంభోత్సవాలు చేస్తుంటారు. ఇది ప్రతి ఒక్క చోట జరిగే సంఘటన. కానీ అధికారులు విధులు నిర్వహించే సిబ్బంది లేకుండానే ప్రభుత్వ భవనాన్ని హడావుడిగా ప్రారంభోత్సవం చేసిన సంఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలంలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కుముడుపల్లిలో ఆరోగ్యశాఖ సబ్ సెంటర్ ను నిర్మించారు. భవనం నిర్మాణం పూర్తయినంతరం అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి ప్రారంభోత్సవాలు చేయడం చూస్తుంటాం. కానీ ఇక్కడ ప్రజా ప్రతినిధులు హడావుడిగా సబ్ సెంటర్ బ్రహ్మోత్సవం సోమవారం నిర్వహించారు. సంబంధిత అధికారులు కానీ ఉన్నతాధికారులు కానీ ఎవరు ఈ కార్యక్రమానికి హాజరు కాలేదు.అల్లూరి జిల్లా పెదబయలు మండలం లోని కిముడుపల్లి పంచాయతీ లో సి సి డి పి నిధులతో 55 లక్షల వ్యయం తో నిర్మించిన ఆరోగ్య కేంద్రం హడావుడిగా ప్రారంభమైంది. 23 గ్రామాల ప్రజలకు సౌకర్యం కల్పనలో భాగంగా ప్రజలకు మెరుగైన వైద్యం అందాలనే నేపథ్యంలో మారుమూల గ్రామమైన కెముడుపల్లి పంచాయతీలో నూతన ఆరోగ్య కేంద్రం భవనం నిర్మించారు. అధికారులకు సమాచారం లేకుండా అధికారులు రాకుండా నాయకులే ప్రారంభించేందుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. అయితే అధికారులు మండల పరిషత్ అధికారులు గానీ మండల పరిషత్ ఎంపీపీ గాని లేకుండా భవనం ప్రారంభించడం అనేది ఎంతవరకు సమంజసం అని పలువురు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు మండలంలో ఉన్న డాక్టర్ కూడా లేకుండానే ప్రారంభించారు. సర్పంచ్ పదవి కాలం రెండు రోజుల ఉండగానే వెంటనే ప్రారంభించాలనే అధికారంతో హడావుడిగా హఠాత్తుగా చేయడం అయిందని ఎం ఎల్ హెచ్ పి అన్నారు. కూటమినేతలతో హడావుడిగా చేయడం అనేది పలువిమర్శలు వెల్లువెత్తుతున్నాయి ప్రారంభానికి అతిథులకు ఆహ్వానం లేకుండానే ప్రారంభించడం సరే కానీ వైద్య సేవలు అందేది అంతంత మాత్రమే వైద్య సేవలు అందించేవారు గ్రామస్థాయిలోనే రాకముందే మండల హెడ్ కోటర్లు బస చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

# కూటమి ప్రభుత్వంలో పేదలకు సొంత ఇల్లు కళ నిజం



**అనంతగిరి, మార్చి 30 ( మనం న్యూస్ ) :** పేదలకు సొంత ఇల్లు కళ నిజం చేసే లక్ష్యంతో రాష్ట్రకూటమి ప్రభుత్వం సహకారంతో పేదలకు నిర్మించిన పక్క గృహాలను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు అధికారుల ప్రజాప్రతినిధుల సమక్షంలో గృహ ప్రవేశాల కార్యక్రమం చేపట్టింది ఇందులో భాగంగా సోమవారం మండలంలో కాశీపట్నం పంచాయతీలో ఎర్రగడ్డ కొత్తవలస గ్రామంలో బురిడీజిర్కో వారి ఇంటిని గృహప్రవేశ కార్యక్రమం స్థానిక ఎంపీపీ తడభారికి మితుల సర్పంచ్ ఎంపీటీసీ చేతులమీదుగా రిబ్బను కత్తిరించి లబ్దిదారులకు గృహ ప్రవేశం చేయించారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మండల టీడీపీపార్టీ అధ్యక్షులు సుబ్బారావు ఎంపీడీవో మండల ప్రధాన కార్యదర్శి నరేంద్ర ఉపాధ్యక్షులు భీమరాజు వార్డు మెంబర్లు కోటమ నాయకులు హౌసింగ్ ఏఈ నాగేశ్వరరావు ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగేశ్వరావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 2026-27 సంవత్సర బడ్జెట్ అంచనాలపై, జిల్లా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమంలో సమీక్ష

**- జిల్లా ఇన్చార్జ్, స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి- గుమ్మడి సంధ్యారాణి**



**పాడేరు, మార్చి 30 ( మనం న్యూస్ ) :** జిల్లా అభివృద్ధి సంక్షేమ, ఫ్లాగ్ షిప్ స్కీమ్స్ పనులపై సమీక్ష మరియు 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ అంచనాల ఖరారుపై జిల్లా ఇంచార్జి మరియు స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ అధ్యక్షతన జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.? సోమవారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఇంచార్జి, రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి జిల్లా బడ్జెట్ అంచనాలపై రూ. 3,067.076 కోట్లు, అరకు నియోజకవర్గనికి రూ.1, 545.823 కోట్లుగా, పాడేరు నియోజవర్గానికి రూ. 1,460. 793 కోట్ల తో బడ్జెట్ అంచనాలు రూపొందించి నియోజకవర్గాల స్పెషల్ అధికారులతో 5 మంది సభ్యులతో నియోజకవర్గ స్థాయి కమిటీ ఏర్పాటుచేసి గ్రామ మండల నియోజకవర్గ అభివృద్ధి పనులు రూపొందించుకొని నిధులు ఖర్చు చేస్తారని తెలిపారు. జిల్లా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో జిల్లా అధికారులతో వ్యవసాయము, విద్య,వైద్య ఆరోగ్యము, ఉద్యానవన, శ్రీ శిశు సంక్షేమం,అంగన్వాడి, డిఆర్డిఏ వివిధ శాఖల ద్వారా అమలు జరుగుతున్న రైతు భరోసా, అన్నదాత సుఖీభవ,పిఏం కిసాన్,తల్లికి వందనం,ఎన్టీఆర్ భరోసా, దీపం, శ్రీ శక్తి, వంటి ప్రభుత్వ అభి వృద్ధి కార్యక్రమాలపై నిర్వహించారు .

ఈ సమావేశంలో ప్రధానంగా గర్భిణీ స్త్రీలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జిల్లాలో వన్ స్టాప్ సెంటర్ల ద్వారా తీసుకుంటున్న చర్యలు, మా ర్మూల ప్రాంతాల రోడ్లు, డోలుమూత నివారణ అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసు కున్నారు. బడ్జెట్ అంచనాల ఖరారు 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండలాలు, వివిధ శాఖలకు సంబంధించిన విభాగాల వారీగా బడ్జెట్ అంచనాలను కూలంకషంగా చర్చించి, తుది రూపం ఇచ్చారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు నేరుగా అందేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లాలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని మంత్రి సమీక్షించారు. నిర్ణీత గడువులోగా పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. శాఖల వారీ ప్రణాళికలు ముఖ్యంగా స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖల ద్వారా అమలవుతున్న పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా, తల్లికి వందనం పథకాలు పూర్తిచేశాక అమలు జరిగాక చూడాలన్నారు. లబ్ధిదారులకు లబ్ది ఏ విధంగా చేకూరాలని విషయాన్ని అధికారులు వివరించాలన్నారు.

మార్మూల గ్రామీణ ప్రాంతాలలో ప్రతిపాదనలు పొంది ఇంతవరకు పెండింగ్ ఉన్న రోడ్ల పనులు పూర్తి చేయాలన్నారు. స్కూల్ విద్యార్థులకు అమలు జరుగుతున్న భోజన,వసతి వంటి సౌకర్యాలు మౌలిక సదుపాయాలపై ఎటువంటి లోటు రాకుండా చూడాలన్నారు. ఏప్రిల్ 23 నుండి జూన్ 12 వరకు వేసవి సెలవు వెళ్లిన స్కూల్ పిల్లలకు తిరిగి స్కూలుకు రాగానే వారానికి రెండుసార్లు దగ్గరలో ఉన్న పి ఎస్ సి డాక్టర్లచే స్క్రీనింగ్ టెస్ట్ చేయించాలని సూచించారు. ఈ



సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ26-27 సంవత్సరానికి అనుగుణంగా సకల సమన్వయంతో బడ్జెట్ ప్రణాళిక రూపొందించి వాటి ద్వారా రోడ్లు నీటి సదుపాయం ఇతర మౌలిక సదుపాయాల కు సంబంధించిన ప్రణాళికను రూపొందించి ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ, ఉసహాయ కలెక్టర్ కె. సాహెత్, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, రాష్ట్ర జానపద కలలు, సృజనాత్మకత అకాడమీ చైర్మన్ వంపూరు గంగలయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సతీష్ రెడ్డి, జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు,ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, స్థానిక ప్రజాప్రతి నిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గంభీరం జలాశయంలో పడి ఇంజనీరింగ్ విద్యార్థి మృతి

**ఆనందపురం, మార్చి 30 ( మనం న్యూస్ ) :** స్నేహితులతో కలిసి సరదాగా ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో పడి ప్రాణాలు కోల్పోయిన ఇంజనీరింగ్ విద్యార్థి ఘటన ఇది. స్థానిక పోలీసులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.నక్కపల్లి మండలం కాగిత గ్రామానికి చెందిన మలిజెడ్డి దీక్షిత్ తన కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తూ జీవనోపాధి నిర్వహిస్తున్నాడు. ఇతని తమ్ముడు మలినెడ్డి నితిన్(22) మధురవాడలోని సామాజిక సంక్షేమ బాలుర నివాస గృహంలో నివసిస్తూ తగరపువలసలో ఉన్న అవంతి ఇంజనీరింగ్ విద్యాసంస్థలో కంప్యూటర్ విద్య విభాగంలో మూడవ సంవత్సర విద్యను అభ్యసిస్తున్నాడు.ఈ నెల 29వ తేదీ సాయంత్రం సుమారు అయిదు గంటల సమయంలో రాజేష్ అనే వ్యక్తి మృతిని సోదరుడు దీక్షిత్కు దూరవాణి ద్వారా సమాచారం అందజేస్తూ, నితిన్ ఆనందపురం మండలంలోని గంభీరం జలాశయం వద్ద ఈతకు వెళ్లి నీటిలో పడి ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం అందించాడు. ఈ సమాచారం అందుకున్న వెంటనే దీక్షిత్ విశాఖపట్నంలోని కింగ్ జార్జి వైద్యశాలకు చేరుకొని అక్కడ నితిన్



స్నేహితులను కలుసుకున్నారు. వారు తెలిపిన ప్రకారం అందరూ కలిసి అదే రోజు మధ్యాహ్నం సుమారు మూడు గంటల సమయంలో నివాస గృహ అధికారి అనుమతి లేకుండానే ఆటోలో గంభీరం జలాశయానికి బయలుదేరినట్లు చెప్పారు. సాయంత్రం సుమారు నాలుగు గంటల ఇరవై నిమిషాల సమయంలో అక్కడికి చేరుకున్న తరువాత కొంతమంది ఈతకు దిగగా, నితిన్ మాత్రం జలాశయానికి ఆనుకుని ఉన్న సిమెంటు గోడపై కూర్చుని ఉన్నాడని ఈ సమయంలో అనుకోకుండా అదుపు తప్పి నీటిలో పడిపోయినట్లు వారు వివరిం చారు. అతడిని రక్షించేందుకు స్నేహితులు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. కొంతసేపటి తరువాత జలాశయం నుంచి బయటకు తీసి చూసే సరికి అతని ముక్కు నుంచి రక్తస్రావం జరుగుతుండటాన్ని గమనించారు. వెంటనే అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించగా, వారు అక్కడికి చేరుకుని పరిశీలించి అప్పటికే నితిన్ మృతి చెందినట్లు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని విశాఖపట్న ంలోని కింగ్ జార్జి వైద్యశాలకు తరలిం చారు. ఈ ఘటనపై ఆనందపురం పోలీస్ స్టేషన్ ఎస్ ఐ శివ ఘటనాస్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. అనంతరం అవసరమైన చట్టపరమైన ప్రక్రియలు పూర్తి చేసి, మృతదేహానికి పరీక్ష నిర్వహించిన అనంతరం అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. ఈ కేసును ఆనందపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నేర నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

**శ్రీకాకుళం, మార్చి 30 ( మనం న్యూస్ ) :** శ్రీకాకుళం పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కంపోస్ట్ కాలనీలో స్థానిక ప్రజల సహకారంతో 15 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు శ్రీకాకుళం రూరల్ ఇన్స్పెక్టర్ పైడిపు నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం సీఐ పైడిపు నాయుడు, ఎస్సై హరికృష్ణ స్వయంగా కంపోస్ట్ కాలనీలో దాతలు అందించిన సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు.ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడం, నేరాలను అరికట్టడం, అనుమానాస్పద కార్యకలాపాలపై నిఘా పెంచడం లక్ష్యంగా ఈ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పోలీసులకు సహకరించడం అభినందనీయం అని పేర్కొన్నారు.ఈ కెమెరాల ద్వారా కాలనీలో జరుగుతున్న కార్యకలాపాలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించడంతో పాటు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడం, దొంగతనాలను నివారించడం ద్వారా ప్రజలకు భద్రతా భావాన్ని కల్పించేందుకు జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ప్రజలు తమ ప్రాంతాలలో, గృహ సముదాయాలలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలన్నారు.

## జమ్మదేవిపేటలో తప్పిన పెను ప్రమాదం..గడ్డికుప్ప దగ్ధం



మాడుగుల, మార్చి 29 ( మనం న్యూస్ ) : మండల పరిధిలోని జమ్మదేవిపేట గ్రామంలో ఆదివారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. గ్రామానికి చెందిన నడింపల్లి రాము కు చెందిన గడ్డికుప్ప (వరికుప్ప)లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు పెద్దవిగా వ్యాపించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న మాడుగుల అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.

అగ్నిమాపక సిబ్బంది, స్థానికుల అప్రమత్తత తో పక్కనే ఉన్న పశువులను సురక్షితంగా బయటకు తరలించారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణహాని జరగక పోవడంతో అందరూ ఊపిరి పీల్చు కున్నారు. అతి స్వల్ప ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది.

## నిర్వాసితులకు సంబంధం లేని గ్రామాల్లో కలెక్టర్ పర్యటన

- ప్రత్యేక జిల్లా ఏర్పాటు ఉద్దేశాన్ని పక్కదారి పట్టిస్తున్నారా?
- ముంపు గ్రామాలను, పునరావాసర కాలనీలను ఎందుకు సందర్శించలేదు?
- కలెక్టర్ గారు నిర్వాసితులకు ఏం మెసేజ్ ఇస్తున్నట్టు?
- సిపిఎం మండల కార్యదర్శి కాకా అర్జున్ దొర



ఎటపాక మనం, మార్చి 30 ( మనం న్యూస్ ) : మండలంలో పోలవరం జిల్లా నూతన కలెక్టర్ దినేష్ కుమార్ గారి తొలి పర్యటన పోలవరం వైఖరిని తెలియజేస్తుందంటూ సిపిఎం మండల కార్యదర్శి కాక అర్జున్ దొర సోమవారం ఒక ప్రకటన లో తెలియజేశారు. పోలవరం ప్రాజెక్ట్ ముంపు కు సంబంధం లేని పిచ్చుకలపాడు పంచాయతీలో పర్యటించి నిర్వాసితులకు న్యాయం చేస్తామంటూ ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మండలంలో ఐదు పునరావాస కాలనీలు నిర్మాణం జరుగుతున్నాయని, వాటిలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించలేదని నిర్వాసితులు గగ్గోలు పెడుతున్నారని, ప్రతి సంవత్సరం గోదావరి వరదలకు మండలంలో అనేక గ్రామాలు ముంపు గురవుతున్నాయని, వాటిని 41.15 కాంటూరు ముంపు లో చేర్చాలని అధికారులకు మొరపెట్టుకుంటున్నారని, కానీ అవేవీ పట్టించుకోకుండా ముంపులో లేని పిచ్చుకలపాడులో పర్యటించడం విమర్శలకు తావిస్తుందన్నారు. కలెక్టర్ గారు గ్రామాల్లో పర్యటిస్తే స్వాగతిస్తామని, కానీ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలంటే రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలనే ప్రజల ఆకాంక్షలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం పోలవరం జిల్లా ఏర్పాటు చేసిందన్నారు. కానీ కలెక్టర్ గారి తొలి పర్యటనతోనే జిల్లా ఏర్పాటు చేసిన ప్రాథమిక లక్ష్యాలను, నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం పక్కదారి పట్టించిందనే చర్చ జరుగుతుందన్నారు. అసలు నిర్వాసిత కాలనీలకు, ముంపు గ్రామాలకు వెళ్లకుండా కలెక్టర్ గారిని అడ్డుకున్నది ఎవరనీ ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు కోసం సర్వస్వం కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలు తెలుసుకోవాలంటే ముంపు గ్రామాలలో, వారికి ఏర్పాటు చేస్తున్న పునరావాస కాలనీలో పర్యటించాలని కలెక్టర్ ను కోరారు. అలా చేయనీ పక్షంలో నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమం చేపడతామని అన్నారు. నిరసన తెలియజేస్తే తప్ప అధికారులు పట్టించుకోరని, నిర్వాసితులంతా పోరాటాలకు సిద్ధంగా ఉండాలనీ కాక అర్జున్ దొర పిలుపునిచ్చారు.

## సొంతింటి కలకు ప్రభుత్వ భరోసా : టిడ్కో ఇళ్లను ప్రారంభించిన గంటా



భీమునిపట్నం, మార్చి 30 ( మనం న్యూస్ ) : పేదవాడి సొంతింటి కల తీర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. కొమ్మాదిలో రూ.30.55 కోట్లతో నిర్మించిన 336 ఇళ్ల టిడ్కో ప్రాజెక్టును సోమవారం ప్రారంభోత్సవం చేశారు. మొదటి విడతలో 144 మంది లబ్ధిదారులకు ఇళ్ల తాళాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ 2018లో టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టామని.. 2019 లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మిగిలి ఉన్న పనులు పూర్తి చెయ్యకుండా గాలికి వదిలేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక అసంపూర్ణంగా ఉన్న పనులు పూర్తి చేసి ప్రాజెక్ట్ ప్రారంభించామని, కాలనీలో రోడ్లు, తాగునీరు, విద్యుత్తు వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించామని చెప్పారు. అధికారం లోకి వచ్చిన 21 నెలల్లో 5.5 లక్షల మందికి సొంతింటి కల నెరవేర్చామని తెలిపారు. మధురవాడ జోన్ లో రూ.100 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టామని.. అయిదేళ్ల వైసీపీ హయాంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమన్ని చేపట్టలేదని పేర్కొన్నారు. ధనిక రాష్ట్రాల్లో ఎక్కడా ఇవ్వనంతగా రూ. 4 వేల పెన్షన్ ఇస్తు న్నా మన్నారు. ఇంట్లో ఉన్న పిల్లలం దరికీ తల్లికి వందనం.. స్త్రీ శక్తి కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం.. ఉచిత గ్యాస్ సిలిండర్లు.. రైతులకు అన్నదాత సుఖీభవ.. వంటి అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నామని వివరించారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ తో యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నా మన్నారు. చంద్రబాబు నాయుడిపై ఉన్న నమ్మకంతో గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి అంతర్జాతీయ ఐటీ సంస్థలు రాష్ట్రానికి క్యూ కడుతున్నాయని తెలిపారు. విశాఖకు మెట్రో రానుందని.. మధురవాడ ప్రాంతానికి రూ. వెయ్యి కోట్లతో తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టులకు పరిపాలనా ఆమోదం లభించిందన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ 2018, 2019 లో టిడ్కో ఇళ్ల కోసం డబ్బులు కట్టామని.. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత సొంతింటి కల తీరిందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ వి. అయ్యప్ప నాయుడు, ఎస్.ఈ. నరసింహారావు, ఏపీడీ శ్రీరామ్, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, యార్లగడ్డ జీవన్ కుమార్, గరే గుర్నాథ్, లొడగల జానకిరామ్, శాఖారి శ్రీనివాస్, మన్యాల సోంబాబు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, లొడగల అప్పారావు, వాండ్రాసి అప్పలరాజు, మొల్లి లక్ష్మణరావు, నాగోతి సత్యనారాయణ, కానూరు అచ్యుతరావు, చెట్టుపల్లి సన్యాసిరావు, పిల్లా వెంకట్రావు, బోయి రమాదేవి, పోతిన శివ, గొల్లంగి ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కౌమార దశలో గర్భం వల్ల కలిగే అనర్థాలపై చైతన్యం అవసరం

- గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



అనకాపల్లి , మార్చి 30 ( మనం న్యూస్ ) : కౌమార దశలో( చిన్న వయసులో) గర్భం దాల్చడం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మహిళా భివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన "కౌమార దశలో గర్భధారణ – కారణాలు మరియు దుష్ప్రభావాలు అవగాహన'' గోడ పత్రికలను జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, డి ఆర్వో వై.సత్యన్నారాయణ రావు ల తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఇంకా అక్కడక్కడా బాల్య వివాహాలు జరుగుతుండటం విచారకరమని, దీనివల్ల బాలికలు శారీరక, మానసిక సమస్యలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కౌమార దశలో గర్భధారణ (టీనేజ్ ప్రెగ్నెన్సీ ) వల్ల కలిగే అనర్థాలపై మండల, గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను ముఖ్యంగా యువత ను చైతన్యం చెయ్యాలని అధికారులను ఆదేశించారు. గోడ పత్రికలో వివరించిన విధంగా లైంగిక అవగాహన లోపం, బాల్య వివాహాలు, పేదరికం మరియు సరైన తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఈ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. చిన్న వయసులో గర్భం దాల్చడం వల్ల తల్లి, శిశువు ఇద్దరికీ ప్రాణాపాయం కలగడమే కాకుండా, పోషకాహార లోపం, మానసిక ఒత్తిడి మరియు విద్యకు దూరం కావడం వంటి తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. బాల్య వివాహాలను అరికట్టడం, బాలికల విద్యను ప్రోత్సహించడం మరియు అనుమానాస్పద సంఘటనలపై తక్షణమే అధికారులకు ఫిర్యాదు చేయడం ద్వారా ఆరోగ్యవంత మైన సమాజాన్ని నిర్మించాలని కలెక్టర్ కోరారు. ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా మహిళా భివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి సూర్య లక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ హైమావతి సిబ్బంది, పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశంలో విద్యుత్ శాఖ పై గరం గరం!

**- ఎంపీపీని సైతం ఇబ్బందులు పెట్టిన ఏఈ!? - సర్వసభ్య సమావేశంలో ఏఈని నిలదీసిన ఎంపిపి!**





**అనకాపల్లి /చీడికాడ , మార్చి 30 ( మనం న్యూస్ ) :** చీడికాడ మండల ప్రజాప్రషద్ కార్యాలయంలో సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో విద్యుత్ శాఖ ఏఈ పై ఎంపీపీ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండల ప్రజాప్రతి కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ కురచా జయమ్మ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. అయితే సమావేశంలో అధికారులు తమ శాఖల పని తీరుపై వివరించారు. విద్యుత్ శాఖ ఏఈ ఎన్ వెంకటరావు తన నివేదిక ను వివరిస్తుండగా సాక్షాత్తు ఎంపీపీ ఎమ్మెల్యే సాక్షిగా నిలదీసిన సంఘటన సబికులను ఆశ్చర్య చకితులను చేసింది. ఎంపీపీ విద్యుత్ కనెక్షన్ కోసం ఇంటి పన్ను రశీదు సర్వేనెంబర్ అన్ని ఆధారాలు సమర్పించినప్పటికీ తన కనెక్షన్ రిజెక్ట్ చేశారని, దెబ్బపాలెం, అప్పలరాజు పురం గ్రామాల్లో విద్యుత్ లైన్లు ఎలా వేశారని, ఒక ఎంపీపీ కనెక్షన్ నే పక్కన పెడితే సామాన్య ప్రజలకు ఎక్కడ సేవలు అందిస్తారని ఆమె ప్రశ్నించారు. తనకు కనెక్షన్ కావాలంటే 20000 కట్టమన్నారని, నిబంధన ప్రకారం డబ్బులు కట్టాలా వద్దా అన్నది తనకు తెలియదా అని ప్రశ్నించారు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలి కనెక్షన్ కే ఇబ్బందులు పెట్టిన ఏఈ మండలంలో నా ప్రజలకు ఏ విధంగా సేవలు అందిస్తున్నారు అర్థమవుతుందని ఏఈ తీరు పై మండిపడ్డారు. ఎంపీపీ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక తబ్బిబ్ అయినా ఏఈ ని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఒక మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చూపడం తగదని అయితే తక్షణమే ఆ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం వివిధ శాఖల విధి కార్యక లాపాలపై అధికారులు వివరించగా సమావేశం కొనసాగింది. ఈ సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్లు, కార్మిక శాఖ అధికారి, సిడిపిఓ, ఎక్సైజ్, అటవీ శాఖ అధికారులు సమావేశానికి రాకపో వడంతో ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. మూడు నెలలకు ఒకసారి జరిగే సమావేశానికి అధికారులు రాకపోతే ఎలా ఇకపై అధికారులు సమావేశానికి రాకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి హేమ సుందర రావు, తహసిల్దార్ కిశోర్ లింకన్, డిప్యూటీ ఎంపీడీవో కోటేశ్వరరావు, మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. సర్పంచుల పదవీకాలం ముగుస్తుండడంతో ఎమ్మెల్యే చేతుల మీదుగా సర్పంచ్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్ల ప్రజలకు సేవలు అందించాలని పదవి లేదని నిరాశ చెందుద్దని సేవ చేసే గుణం ఉన్న ప్రతి ఒక్కరికి మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచుటకు కృషి చేయాలి





**చోడవరం, మార్చి 30 ( మనం న్యూస్ ) :** మార్చి 30, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి పి. నీలకంఠం విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిషత్ బాలికోనత పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా వచ్చే విద్యా సంవత్స రంనకు విద్యార్థుల నమోదును పెంచుటకు తీసుకోవలసిన చర్యల చర్యలపై ఉపాధ్యాయుల తో చర్చించారు. ప్రతి ఒక్క పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల పని వేళల అనంతరము విద్యార్థుల నమోదును పెంచుటకు కృషి చేయవలెనని, ఆ విధంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దామని అందరూ కలిపి నాణ్యమైన విద్యను అందించేందుకు అవసరమైన ఆహ్లాదకరమైన వాతావరణం పాఠశాల లో అందించడం కోసం కృషి చేద్దామని తెలియజేశారు. జరిగింది. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు పి.నీలకంఠం, కె. సింహాచలం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐవీ రామిరెడ్డి , పాండురంగారావు, ఏసుదాసు మరియు మండల విద్యాశాఖ సిబ్బంది సి.ఆర్.ఎం.టిలు నాయుడు,సరోజిని, భూలక్ష్మి, చంద్రికా మరియు నాగలక్ష్మి పాల్గొన్నారు.

# భవిష్యత్తులో ఎన్.టి.ఆర్ విగ్రహ నిర్మాణం చేస్తాం

**- నియోజవర్గం తెలుగు రైతు ఆర్గనైజింగ్ సెక్రటరీ కడిమి నాగేశ్వరరావు**



**దేవరాపల్లి , మార్చి 30 ( మనం న్యూస్ ) :** మండలంలో బోయిల కింతాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు, చేయడం జరుగుతుందని కడిమి నాగేశ్వరరావు తెలిపారు. గ్రామస్తులు, కార్యకర్తలు, సహకారంతో అన్న నందమూరి తారక రామారావు నూతన విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుం దని , కార్యకర్తలు నాయకులు సమక్షంలో నాగేశ్వరరావు తెలియజేశారు ఈ కార్యక్రమంలో , బాబురావు , కాసు బాబు , మాలి బాబు , వెంకీ నాయుడు , తుంపాల ప్రసాద్ వియ్యపు అప్పారావు , కడిమి కృష్ణ , బొబ్బిలి సత్తిబాబు , తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలసిన,ఆర్ఎంపి నూతన కార్యవర్గం

**– అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే**



**చోడవరం , మార్చి 30 ( మనం న్యూస్ ) :** ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం ( ఆర్.ఎం.పి) చోడవరం డివిజన్ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నిక కాబడిన ఏ.కే.మలకర్, తంగేటి జగదీష్ మరియు సలహాదారులుగా రాంబాబు లను చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్ఎంపీలు అంకితభావంతో సేవ చేస్తారని, తమ పరిధిలో ప్రాథమిక, అత్యవసర వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జంగం జోషి, అనకాపల్లి అధ్యక్షులు కె.వీరభద్ర రావు, ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం సలహాదారులు. కోన ప్రకాష్, అనకాపల్లి గౌరవ అధ్యక్షులు అలకరాజు, చోడవరం డివిజన్ నూతన కార్యవర్గం, శంకరరావు, ఎస్ శివకోటి, జి.మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**పార్వతీపురం , మార్చి 30 ( మనం న్యూస్ ) :** మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటి యు అనుబంధం) పార్వతీపురం మున్సిపల్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. మున్సిపల్ ఫెడరేషన్ జిల్లా వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం పార్వతీపురం మున్సిపల్ కార్యాలయం ఎదుట తెల్లవారి జామున మస్తరు సమయంలో కార్మికులు ధర్నా నిర్వహించారు.

# మహిళలకు సౌర విద్యుత్ సాంకేతికతలో శిక్షణ



**భీమునిపట్నం, మార్చి 30 ( మనం న్యూస్ ) :** వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో, ఆస్ట్రేలియాన్ కన్సులేట్ – జనరల్ సహకారంతో మహిళలను సౌర విద్యుత్ సాంకేతికతలో శక్తివంతం చేయడం లక్ష్యంగా 14 రోజుల సోలార్ పీవీ టెక్నాలజీ ట్రైనింగ్ ప్రోగ్రాం భీమిలి చిన్నబజార్‌లోని జివిఎంసీ హాల్‌లో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిక్షణ కార్యక్రమంలో మొత్తం 50 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం 14 రోజుల పాటు సమర్థవంతంగా కొనసాగి, మహిళలకు సౌర విద్యుత్ సాంకేతిక పరిజ్ఞానం పై ప్రాయోగిక మరియు సిద్ధాంత పరమైన శిక్షణ అందించబడింది. శిక్షణ ముగింపు కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి ప్రతినిధి మాధవి గణపతి పాల్గొని, మహిళలు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే, ఈ శిక్షణ కార్యక్రమాన్ని చలపతి రావు మహిళలకు సులభంగా అర్థమయ్యే విధంగా సమగ్రంగా అందించారు. ఈ కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి సమన్వయకర్తలు డి. వరలక్ష్మి, పార్వతి, దివ్య పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# వైభవంగా రామాలయ విగ్రహ ప్రతిష్ట

**ఆనందపురం, మార్చి 30 ( మనం న్యూస్ ) :** భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం శిర్లపాలెం గ్రామంలో సోమవారం శ్రీ రామాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

కార్యక్రమంలో ఆనందపురం మండల పార్టీ అధ్యక్షుడు బంక సత్యం, ఎంపీపీ ప్రతినిధి మజ్జి వెంకట్రావు, ఎస్. అప్పలరాజు, మాజీ సర్పంచ్, వైఎస్ఆర్సిపి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మండలం సమస్యల పై కలెక్టర్ కు వినతి



**ముంచంగిపుట్టు , మార్చి 30 ( మనం న్యూస్ ) :** ముంచింగిపుట్టు మండలం లో ఉన్న మంచి నీటి, రహదారులు సమస్యలపై సోమవారం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను కలిసి వివరించారు. మండలం లో గల 23 పంచాయితీలలో ఉన్న రహదారులు లేని గ్రామాలలో నూతన బీటి రోడ్లు, సీసీ రోడ్లు, మంజూరుచేయాలనీ, అలాగే రానున్న వేసవి కాలంలో మంచి నీటి సమస్యలు, పరిష్కరించాలని వివరించారు. ఈ సమస్యలపై కలెక్టర్ స్పందించి, సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.

# బాధితుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**విజయనగరం, మార్చి 30 ( మనం న్యూస్ ) :** విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్, ఆదేశాలతో ఎస్.సి. ఎస్.టి. సెల్ డీఎస్పీ ఎం. వీరకుమార్ నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోనులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులకు తెలిపారు. పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ కార్యక్రమంలో భాగంగా అదనపు ఎస్పీ 31 ఫిర్యాదులను స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 10, కుటుంబ కలహాలకు సంబంధించినవి 2, మోసాలకు పాల్పడి నట్లు 3, ఇతర అంశాలకు సంబంధించినవి 16 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను అదనపు ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీసు అధికారులను అదనపు ఎస్పీ పి. సౌమ్యలత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కంట్రోల్ రూమ్ సిఐ వైకుంఠ రావు, ఎస్ఐ ప్రభావతి సిబ్బంది పాల్గొన్నారు.

## మెళియాపుట్టి కేంద్రంగా

# ఐటీడీఏ తక్షణమే ఏర్పాటు చేయాలి : ఏఐకేఎంఎస్ డిమాండ్



**పాతపట్నం, మార్చి 30 ( మనం న్యూస్ ) :** శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి కేంద్రంగా ఐటీడీఏను తక్షణమే ఏర్పాటు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకే ఎంఎస్) ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.

రాష్ట్ర ఉపాధ్యక్షులు వంకల మాధవరావు మాట్లాడుతూ, జిల్లాల విభజనకు ఐదు సంవత్సరాలు గడిచినా శ్రీకాకుళం జిల్లా ఆదివాసీలకు ఐటీడీఏ లేకపోవడం దురదృష్టకర మన్నారు. మెళియాపుట్టి కేంద్రంగా ఐటీడీఏ ఏర్పాటుతో ఆదివాసీలకు పరిపాలన సౌలభ్యం కలుగుతుందని తెలిపారు డిటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కోత ధర్మారావు మాట్లాడుతూ, ఐటీడీఏ లేక ఆదివాసీలు తమ సమస్యల పరిష్కారానికి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీ గ్రామాలను 5వ షెడ్యూల్లో చేర్చాలని కూడా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సవర శ్రీను అధ్యక్షత వహించగా, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు ఆదివాసీలు పాల్గొన్నారు.

# ప్రజలకు వరం సంగివలస దివిస్ పార్క్



**తగరపువలస, మార్చి 30 ( మనం న్యూస్ ) :** సంగివలస దివిస్ పార్క్ ను కోట్ల రూపాయలతో దివిస్ యాజమాన్యం నిర్మించారు. దీనికి ఏటా నాలుగు లక్షలతో మెయింటైన్స్ చేస్తున్నారు. సంగివలస చెరువు ఆధునీకరణ చేసి పోలమాంబ ఆలయం పార్కు నిర్మించి ప్రజలకు యాజమాన్యం ఆహ్లాదం కల్పించింది. దివిస్‌కోట్ల రూపాయలతో చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్. సిట్టింగ్ సౌకర్యాలు కల్పించడంతో స్థానికులు కుటుంబాలతో వెళ్లి ఆనందం అనుభవిస్తున్నారు. పిల్లలు ఆడుకునే సౌకర్యం యువకులు వ్యాయామ పరికరాలు కల్పించారు. పోలమాంబ ఆలయం పరిసరాలు శుభ్రం చేసి చెట్లు కింద కూర్చుంటే స్వర్గం కనిపిస్తుంది. దివిస్ వలన చెరువు కి మంచి అందం లభించింది. ముఖ్యంగా చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ లో ప్రతి రోజు వేలమంది నడచి ఆనందం పొందుతున్నారు. చెరువు పక్కనుంచి నడక తెలియని అనుభూతిని కల్పిస్తుంది. ప్రతి ఏడాది నాలుగు లక్షల వరకు వెచ్చించే చెరువు శుభ్రం పార్కు లు మెయింటైన్స్ జరుగుతోంది. ప్రజలు సహకరిస్తే చాలా సౌకర్యాలు కల్పిస్తామని చెబుతున్నారు.

# మహిళల ఆర్థిక సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యం : చింతకాయల పద్మావతి

**నర్సీపట్నం , మార్చి 30 ( మనం న్యూస్ ) :** మహిళలు పురుషులతో సమానంగా ఆర్థికంగా ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి స్పష్టం చేశారు. నర్సీపట్నం పురపాలక సంఘంలో రాష్ట్ర ప్రభుత్వం, మెప్మా మరియు ఎన్ఈసీసీ సంయుక్తంగా చేపట్టిన 'ఎగ్ కార్ట్' పథకాన్ని ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ, ప్రతి మహిళా సొంత కాళ్లపై నిలబడాలనే సదుద్దేశంతో ప్రధానిమోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, చింతకాయల అయ్యన్నపాత్రుడు ఉపాధిఅవకాశాలను కల్పిస్తున్నారని కృతజ్ఞతలు తెలిపారు.

# పి-4 కార్యక్రమం ద్వారా సమసమాజ స్థాపన జరగాలి : మంత్రి వంగలపూడి అనిత

**విజయనగరం , మార్చి 30 ( మనం న్యూస్ ) :** పి-4 కార్యక్రమం ద్వారా సమసమాజ స్థాపన జరగాలని హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియం లో నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జీరో పావర్టీ పి 4 కార్యక్రమం తొలి వార్షికోత్సవ కార్యక్రమానికి హోం మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పి 4 అనేది చాలా మంచి కార్యక్రమమని, ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందన్నారు. సమాజంలో ఎన్ని కులాలు ఉన్నా అందులో ప్రజలను ధనిక, పేద వర్గాలుగా మాత్రమే ప్రపంచం చూస్తుందని, సమాజం లో పేదరికం నిర్మూలన జరగాలనేదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని తెలిపారు. మానవసేవే మాధవసేవ అని ప్రతి ఒక్కరూ తోటివారికి సహాయం చేయాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో వనరులను సమర్థవంతంగా వినియోగించుకునే నాయకత్వం ఉందని, గతంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మభూమి, శ్రమదానం కార్యక్రమాలను అమలుచేయడం ద్వారా ప్రజల భాగస్వామ్యంతో ఎన్నో గ్రామాల్లో పనులు చేపట్టి అభివృద్ధి సాధించినట్లు మంత్రి తెలిపారు. పి 4 అంటే ప్రజలకు ఏదో ఒక విధంగా సహాయం చేయడమని,



ప్రజలకు సహాయం చేస్తే, మన స్థాయి అనేది మరింత పెరుగుతుందన్నారు. ఏ కార్యక్రమమైనా ప్రజల సహకారంతోనే విజయవంతం అవుతుందని, సమాజంలో ఎంతోమంది నిరాశ్రయులు, సహాయం కోసం ఎదురు చూసే వాళ్ళు ఉన్నారని, వారిని సంస్థలు, వ్యక్తులు మార్గదర్శులై దత్తత తీసుకొని పి 4 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 82426 బంగారు కుటుంబాలను గుర్తించగా వారిలో 19410 బంగారు కుటుంబాలను 2897 మార్గదర్శులు దత్తత తీసుకోవడం జరిగిందని, కార్యక్రమంలో భాగస్వాములైన అందర్నీ అభినందిస్తున్నట్లు తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది మార్గదర్శులు ముందుకు వస్తారని కోరుతున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ పేదరిక నిర్మూలన ముఖ్య ఉద్దేశంగా పది సూత్రాలు ద్వారా పి 4 కార్యక్రమాన్ని నిర్దేశించడం జరిగిందన్నారు. సమాజం లో 20 శాతం మంది అభివృద్ధి చెందిన వారు ఉండగా, 80 శాతం మంది పేదవారు ఉన్నారని, సమాజం లో సమానత్వం తీసుకురావడానికి స్తోమతకలిగిన ప్రతి ఒక్కరు మార్గదర్శులై పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా 71.61 లక్షల రూపాయలతో కెంగువ ఎంపీపీ పాఠశాలకు మౌలిక సదుపాయాలు మరియు గజపతినగరం ఏరియా ఆసుపత్రికి మౌలిక సదుపాయాలు వైద్య పరికరాలు అందించిన రౌండ్ టేబుల్ ఇండియా ఫౌండేషన్ వారిని, 39.10 లక్షల రూపాయలతో గజపతినగరం గ్రామీణ మార్కెట్ కు మౌలిక సదుపాయాలు, బుడతనాపల్లి మరియు మరడం హై స్కూల్ కు కంప్యూటర్లు, దిగువ కొండపర్తి మరియు చుట్టుపక్కల గ్రామాలకు సోలార్ లాంతర్లు అందించిన బ్రీడ్స్ స్వచ్ఛంద సంస్థ ( దీ=జుణా చీ+ూ) వారిని, 12.64 లక్షల రూపాయలతో శృంగవరపుకోట ప్రాంతీయ ఆసుపత్రి మరియు లక్కవరపుకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలు అందించిన ఐడిబిఐ బ్యాంకు, పెందుర్తి బ్రాంచ్ వారిని, 4 లక్షలు రూపాయలతో చీపురుపల్లి మండలంలో వివిధ గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించి రోగులకు సేవలు అందించిన పుష్పగిరి ఐ ఫౌండేషన్ వారిని మంత్రి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి పి ఒ బాలాజీ, వెలమ కార్పొరేషన్ చైర్మన్ అప్పలనాయుడు, మార్గదర్శులు, బంగారు కుటుంబాలు పాల్గొన్నారు.

# జిల్లాలో 1112 గృహాలకు రూ.13.22 కోట్లు



**శ్రీకాకుళం, మార్చి 30 ( మనం న్యూస్ ) :** జిల్లాలో 1112 గృహాలకు రూ.13.22 కోట్లు మంజూరైనట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. 44వ వార్డులో ప్రధాన మంత్రి ఆవాస యోజన 2.0 కింద మంజూరైన గృహాన్ని సోమవారం స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ తో కలిసి ఆయన గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఇల్లు మీ పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాదిగా, మీ కుటుంబానికి భద్రతగా ఉండాలని, మీ జీవితాల్లో ఆనందం, ఆత్మవిశ్వాసం, అభివృద్ధి తీసుకురావాలని ఆశిస్తున్నట్లు లబ్ధిదారునికి చెప్పారు. పిఎంఎవై గ్రామీణ్ పథకానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుండి ఏప్రిల్ నెలలో వస్తాయని, లబ్ధిదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జిల్లాలో 1112 గృహాలకు 13. 22 కోట్లు ఖర్చుఅయ్యిందన్నారు. పూర్తి అయిన గృహాలు నియోజక వర్గాల వారీగా చూస్తే ఆమదాల వలస నియోజకవర్గంలో 106, ఎచ్చెర్ల నియోజకవర్గంలో 112, ఇచ్ఛాపురం నియో జకవర్గంలో 151, నరసన్నపేట నరసన్నపేట నియోజకవర్గంలో 55, పలాస నియోజకవర్గం లో 163, పాతపట్నం నియోజకవర్గంలో 201, శ్రీకాకుళం నియోజకవర్గంలో 324 గృహాలు పూర్తి చేసినట్లు చెప్పారు. లబ్ధిదారుల కు పెండింగులో ఉన్న బిల్లులు సత్వరమే విడుదల చేయనున్నట్లు చెప్పారు. స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ సొంతింటి కలను సాకారం చేసుకోవడం ప్రతి కుటుంబానికి ఒక గొప్ప ఆనందకరమైన క్షణ మన్నారు. లబ్ధిదారుల కలను నిజం చేయడం కోసం కూటమి ప్రభు త్వం ప్రత్యేక చొరవ తీసుకొని, పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా గృహ నిర్మాణాల్ని పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 20 నెలల వ్యవధిలోనే మీ గృహాన్ని పూర్తి చేసినట్లు పేర్కొ న్నారు. రాష్ట్రంలో గత యేడాది 3 లక్షలు గృహ ప్రవేశాలు చేయగా, ఇందులో జిల్లాలో 12800 గృహ ప్రవేశాలు చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం 2.50 గృహాలు గృహ ప్రవేశాలు చేస్తున్నట్లు చెప్పారు. రాజకీయాలకు అతీతంగా గృహాలు మంజూరు జరుగుతుందన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు : ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర

**పార్వతీపురం , మార్చి 30 ( మనం న్యూస్ ) :** రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు సమకూర్చడం చంద్రబాబు ప్రభుత్వం సంకల్పమని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తం గా ప్రభుత్వం సోమవారం నిర్వహించిన నూతన గృహప్రవేశం కార్యక్రమం పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామంలో ఉత్సాహంగా జరిగింది. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర, నర్సిపురంలో కొత్తగా నిర్మించిన నూతన గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి రెండు లక్షల 50 వేల మంది అర్హులైన వారికి సొంత ఇల్లును చంద్రబాబు ప్రభుత్వం అప్పగించిందని తెలియజేశారు. పార్వతీపురం నియోజకవర్గం లో 23,000 మందికి ఇల్లు అందిస్తున్నామని నర్సిపురంలో 444 మందికి నూతన



గృహప్రవేశాలు జరుగుతున్నా యని వెల్లడించారు. గత వైసిపి ప్రభుత్వం ఇల్లు పేరుతో ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. పట్టా ఒకరికి ఇచ్చి స్థలం మరొకరికి అప్పగించి గందరగోళానికి గురి చేసిందని మండిపడ్డారు. ఆనాటి ఎమ్మెల్యే పట్టాలపై సంతకాలు చేసి ప్రజలను మోసం చేశారని మండి పడ్డారు. చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు అప్పగిస్తుందని, పార్వతీపురం నియోజ కవర్గంలో తాను ఆ బాధ్యతను తీసుకుంటా నని హామీ ఇచ్చారు. ఇక్కడ జరుగుతున్న గృహప్రవేశాలు తమ సోదరీమణుల ఇళ్లల్లో జరుగుతున్నట్లు తాను ఆనంద పడుతున్నానని ఎమ్మెల్యే తెలియజేశారు. 2029 నాటికి అర్హులైన అందరికీ ఇల్లు ఇస్తామని స్పష్టం చేశారు అర్హత గల ఒంటరి మహిళలకు కూడా ఇల్లు మంజూ రు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు